## భారీ మెజార్టీతో బీఆర్ఎస్ సర్పంచ్

# పడమటి రమేష్ ఘనవిజయం



**పుల్కల్ డిసెంబర్ 17 (సిరిన్యూస్)** :గ్రామపంచాయతీ ఎన్నికల సమరపోరులో హస్తం పార్టీ హవా కొనసాగిన 14వ తేదీ ఆదివారం జరిగిన రెండో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియలో ఆందోల్ నియోజకవర్గం పుల్కల్ మండలం ముదిమాణిక్యం గ్రామంలో సర్పంచ్ పదవి కోసం ఆయా పార్టీల నుండి హేమాహేమీలు పోటీపడ్డారు. కానీ అభివృద్ధి చేసిన వాడికి ఫలితం తప్పదు అనే మాట ఇక్కడ నిజమైందని చెప్పుకోవచ్చు.ఈ పంచాయతీ ఎన్నికల నామినేషన్ నాటి నుండి ప్రచారం ముగిసే వరకు పోటాపోటీగా నువ్వా నేనా అన్నట్టుగా ప్రచారం జోరుగా కొనసాగింది. చివరి గడ్డం ఎన్నికల ప్రక్రియ కౌంటింగ్ లో మాత్రం ప్రత్యర్థి అభ్యర్థులపై 484 ఓట్ల మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పడమటి రమేష్ ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నేను చేసిన సేవ కార్యక్రమాలు మంచితనంతోనే నా గ్రామ ప్రజలు నన్ను గెలిపించుకున్నారన్నారు. నన్ను ఇంతటి మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నుండి రావాల్సిన నిధులను మంత్రితో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి ఒప్పించి గ్రామ అభివృద్ధికి పాటు పడతానని.. ముది మాణిక్యం గ్రామాన్ని ఒక ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతానని ప్రజలు నాపై నమ్మకం ఉంచి గెలిపించిన ఆ రుణాన్ని తీర్చుకుంటానన్నారు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, డిసెంబర్ 17 (సిరి న్యూస్)**: పటాన్ చెరు నియోజకవర్గ పరిధి లోని ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జాతీయ పెన్షనర్ల దినోత్సవం పురస్కరించుకొని.. బుధవారం రామచంద్ర పురం డివిజన్ పరిధి లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రామచంద్రాపురం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తమ సర్వీసు కాలంలో ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి లోనూ వారి సూచనలు కీలకమని తెలిపారు. పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు,బాధ్యులు పోచయ్య, కే వి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.




## స్పీకర్ నిర్ణయాన్ని

# స్వాగతిస్తున్నాం..

- పటానుచెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, డిసెంబర్ 17 (సిరి న్యూస్)** : తాను పార్టీ మార లేదని మొదటి నుంచి చెబుతూనే ఉన్నానని పటాన్ చెరు ఎం ఎల్ ఏ గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. స్పీకర్ నిర్ణయం తర్వాత తొలి సారి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే లే అని, కాంగ్రెస్ పార్టీలో చేరలేదని స్పీకరే చెప్పాడని గుర్తు చేసుకున్నారు. మూడు రంగుల కండువా కప్పు కున్నంత మాత్రాన కాంగ్రెస్ లో చేరినట్లు ఎట్లా అవుతుందన్న గూడెం ముఖ్యమంత్రులను ,ప్రధానులను కలుస్తూనే ఉంటామని అంత మాత్రం చేత పార్టీ మారినట్టు కాదన్నారు. స్పీకర్ చెప్పిన దాని ప్రకారం నేను బిఆర్ఎస్ ఎమ్మెల్యే నే అని ఆయన క్లారిటీ ఇచ్చారు.



Dr. V. NARASIMHA CHARYULU
M.A., BLISc, BPR, PGDJMC, LLB, Ph.D
Secretary to State Legislature,
Telangana State.

Public Gardens,
Hyderabad - 500 004.

**PRESS NOTE**

In terms of the provisions of the Tenth Schedule to the Constitution of India and the rules made thereunder, disqualification petitions were filed before the Hon'ble Speaker seeking the disqualification of certain Members of the Legislative Assembly on the ground of voluntarily giving up the membership of their respective political party.

Upon examination of the petitions, consideration of the material placed on record, and after strictly adhering to the principles of natural justice by granting adequate opportunity of hearing to all concerned parties, the Hon'ble Speaker, acting as the Chairman of the Tribunal and in exercise of the powers vested under Paragraph 6 of the Tenth Schedule to the Constitution of India, read with the Members of Telangana Legislative Assembly (Disqualification on Ground of Defection) Rules, 1986, pronounced his decision today in respect of following five petitions:

1. Sri K.P. Vivekanand, M.L.A. (Petitioner) Vs. Dr. Tellam Venkata Rao, M.L.A. (Respondent) (D.P. No.2 of 2024).
2. Sri Palla Rajeshwar Reddy, M.L.A. and another (Petitioners) Vs. Sri Bandla Krishna Mohan Reddy, M.L.A. (Respondent) (D.P. No.6 of 2024).
3. Sri Kalvakuntla Sanjay, M.L.A. (Petitioner) Vs. Sri T. Prakash Goud, M.L.A. (Respondent) (D.P. No.7 of 2024).
4. Sri Chinta Prabhakar, M.L.A. (Petitioner) Vs. Sri Gudem Mahipal Reddy, M.L.A. (Respondent) (D.P. No.9 of 2024).
5. Sri Kalvakuntla Sanjay, M.L.A. (Petitioner) Vs. Sri Arekapudi Gandhi, M.L.A. (Respondent) (D.P. No.11 of 2024).

Hon'ble Speaker and the Chairman, Tribunal after considering the merits of above Petitions, hereby dismissed them. Uploading of Orders on the Disqualification Petitions in the Official Website: https://legislature.telangana.gov.in is under process.

BY ORDER/-
HON'BLE SPEAKER AND THE CHAIRMAN, TRIBUNAL.

Mobile: +91 9676330011 | Ph.: (Off.) 040 - 23232072 | Fax: 040-23210408
Email: secy_legis@telangana.gov.in | website: legislature.telangana.gov.in

# విద్యుత్ చార్జీలపై వార్తలు అవాస్తవం

- గీతం యూనివర్సిటీ స్పష్టీకరణ

**పటాన్ చెరు, డిసెంబర్ 17, (సిరి న్యూస్)** :(గీతం యూనివర్సిటీ హైదరాబాద్‌లోని రుద్రారం క్యాంపస్‌కు సంబంధించిన విద్యుత్ వినియోగ చార్జీల విషయంలో కొన్ని మీడియా కథనాల్లో ధృవీకరణ లేని ధృవీకరంచు కోకుండా సమాచారం ప్రచురించబడిందనీ ఇవన్నీ అవాస్తవం అని యూనివర్సిటీ పీ ఆర్ ఓ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ నేపథ్యంలో వాస్తవాలను స్పష్టంగా నమోదు చేయడం అవసరమన్నారు. యూనివర్సిటీ విడుదల చేసిన ప్రకటన ఇలా ఉంది. గీతం యూనివర్సిటీ హైదరాబాద్ క్యాంపస్ కార్యకలాపాలు జూలై 2009 లో ప్రారంభమయ్యాయి. కాబట్టి 2008 నుంచి విద్యుత్ చార్జీలు చెల్లించలేదని చెప్పడం పూర్తిగా అసత్యం. హైదరాబాద్ క్యాంపస్‌కు సంబంధించి విద్యుత్ శాఖ ద్వారా గీతం యూనివర్సిటీకి వాస్తవంగా బిల్లులు జారీ చేసిన ప్రతి విద్యుత్ బిల్లును యూనివర్సిటీ క్రమం తప్పకుండా చెల్లిస్తోంది. యూనివర్సిటీ చెల్లించ వలసిన విధంగా జారీ చేసిన బిల్లుల విషయంలో ఎలాంటి బకాయిలు లేవు.వివాదాస్పదమైన కొన్ని క్లైములను గౌరవనీయ తెలంగాణ హైకోర్టులో సవాలు చేశాము. ఈ విషయం న్యాయ స్థాన పరిధిలో (sub judice) లో ఉంది. విద్యా సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా అనవసరమైన ఇబ్బంది సృష్టించే వార్తలను ప్రచురించే ముందు మీడియా సంస్థలు వాస్తవాలను నిర్ధారించు కోవాలని మనవి చేస్తున్నాము.

# గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలి

- వచ్చేది బి ఆర్ఎస్ ప్రభుత్వమే
- ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు



**ఝరాసంగం డిసెంబర్ 17 (సిరి న్యూస్)** : ఝరాసంగం, పంచాయతీ ఎన్నికలలో బి ఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచులుగా గెలిచిన అభ్యర్థులు గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు అన్నారు. మండలంలో బి ఆర్ఎస్ తరపున గెలిచిన సర్పంచ్ అభ్యర్థులను జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాం కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చేది మన ప్రభుత్వమేనని ఇందుకు నిదర్శనం ఈ పంచాయతీ ఎన్నికలేనని ఎమ్మెల్యే అన్నారు. 33 గ్రామపంచాయతీలో గాను 15 గ్రామపంచాయతీ బి ఆర్ఎస్ గెలవడం సంతోషమన్నారు. ఝరాసంగం మండల కేంద్రంలో ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికల్లో ప్రజలు బి ఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ మరియు వార్డు సభ్యులను గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ రాయికోటి వినోద, ఉప సర్పంచ్ గడ్డం మమతలతో పాటు వార్డు సభ్యులను సన్మానించారు. అందరూ సమిష్టిగా ఉండి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ఝరాసంగం మాజీ సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్, మాజీ ఎంపీపీ అధ్యక్షులు సంగీత సంగమేశ్వర్, మాజీ ఎంపీటీసీ రజిని ప్రియా సంతోష్ పాటిల్, నాయకులు ఏజాజ్ బాబా, శ్రీనివాస్ పటేల్, నాగన్న పటేల్, నాగన్న సజ్జన్ శెట్టి, ఉల్లాస్, సామెల్, సద్దాం, కేదార్ చౌతాయి తదితరులు పాల్గొన్నారు.